"ఆ నీడ అచ్చు అసిరిగాడిలా నల్లగా వుంది. చలనంలేని ఆ నీడకు కుళ్ళు కుతంత్రాలు తెలీవు."

దేశాంతరం వెళ్ళిన ప్రియుడుతిరిగి వస్తున్నాడన్న వార్త విని ఆనందం పట్టలేక అయోమయంగా అలంకరించుకునే పల్లెటూరి పడుచులా ఆ సాయంత్రం విశాఖపట్టణం సింగారించుకుంటోంది.

చీకటికి, వెల్తురికి తేడా తెలీని సముద్రం కట్ట దాటాలనే ప్రయత్నం విరమించకుండా విరుచుకు పడ్తోంది.

సముద్రానికి ఎదురుగా వున్న నల్లతారురోడ్డు ఆకాశానికి అంటే భవంతుల్ని. భూమికి ఆరడుగుల ఎత్తునున్న పాకల్ని విడదీస్తూ నిర్మానుష్యంగావుంది.

# బొరుసులేని బొమ్మ

## తెల్లావఝ్ఝుల సుందరం



రాజుగారి కోపానికి గురైన సైనికుడిలా రోడ్డుకు ఆ వైపునున్న పెద్ద మేడలను చూసి బెదురుతో కుంచించుకుపోయిన పాకల ముందు ఇసుకలో వంటి మీద గుడ్డలేక చాలామంది ఆకలిల్లో ముడిగిపోయున్నారు. సముద్రపు హోరును మింగేస్తున్నాయి వాళ్ళ కేరింతలు

చేతిలోవున్న మామిడి టెంకను చీకుతూ అడుగులో అడుగేసుకుంటూ నడుస్తున్నాడు అసిరిగాడు.

అసిరిగాడి మీద పరుచుకున్న మురికి కిరణాలు మరింత నల్లగా మెరుస్తున్నాయి పీచులాంటి జుట్టు గాలికెగిరి కళ్ళకి అడ్డం పడ్తున్నా పట్టించుకోకుండా తదేకంగా బస్సు స్టాపుకేసి చూస్తున్నాడు

మొలకి వేల్లాడుతున్న వెలిసిపోయిన పచ్చరంగు గోచీ-చర్మంకన్నా స్పష్టంగా కన్పించే వంటిమీద పేరుకుపోయిన మట్టి చూడంగానే దరిద్రానికి కొండగుర్తులా వుంటాడు అసిరిగాడు. వాడి నవ్వులో అమాయకత్వం- కళ్ళల్లో ఆశల మరకలు కన్పిస్తాయి.

విసురుగా ఉప్పుగాలి ఇసకను జత చేసుకొని దూకుడుగా పోతోంది ఎంతసేపటికి రాని బస్సుమీద కోపం చేతిలో మామిడి టెంకమీద చూపించేడు. వేళ్ళ సందున మిగిలిపోయిన రసాన్ని ఏం చెయ్యాలో తోచక గోచీ గుడ్డకు తుడిచేడు.

గాలిని చీల్చుకుంటూ బస్సు హారన్ శబ్దం విన్పించింది.

వెర్రి ఆనందం అసిరిగాడ్ని వుక్కిరిబిక్కిరి చేసింది.

ఆలస్యంగా వచ్చిన బస్సు ఉసూరోమంటూ వచ్చి ఆగింది. ఐదారుగురు పిల్లలు దిగేరు ఆ స్టేజిలో. కబుర్లతో ఇంటిదారి పట్టేరు పిల్లలు- వాళ్ళనుచూస్తూ ఇసకలో నడుస్తున్నాడు అసిరిగాడు.

మెల్లిగా నడుస్తున్నబాబు ఆగి పుస్తకాల బాక్సును కింద పెట్టి దానిమీద కూచుని

ఇసకలో ఆడుకుంటున్న పాకల్లో పిల్లల కేసి చూస్తున్నాడు.

"గుడ్ నైట్ బాబూ !!" అని పరుగు లంకించుకున్నాడో కుర్రాడు.

"గుడ్ నైట్....!"- అతన్ని చూడకుండానే అన్నాడు బాబు.

ఆటలో నిమగ్నమైన పిల్లలు బాబుని పట్టించుకోలేదు ప్రపంచాన్ని మర్చిపోతున్న వాళ్ళ ఆనందానికి దూరంగావున్నా భాగస్వామి అవుతున్నాడు బాబు.

ఎదురుగా ఇసకలో నిల్చుని తదేకంగా తన్ని చూస్తున్న అసిరిగాడ్ని చూసి పలకరింపుగా నవ్వేడు.

అసిరిగాడి నల్ల పెదాల మధ్య తెల్లగా నవ్వు చిక్కుకుంది.

అసిరిగాడు భయం భయంగా బాబు దగర కొచ్చేడు ఎలా పలకరించాలో- ఏం మాట్లాడాలో తెలీక తికమకపడ్డాడు. తలొంచుకొని నేలకేసి చూస్తూ వుండిపోయాడు చాలా క్షణాలు.

"అలా చూస్తున్నావేం !" క్షణాలు కరిగింతర్వాత అడిగేడు బాబు.

"ఎలా చూస్తున్నాను!"అని అసిరిగాడు అన్లేదు- తలెత్తి బాబుకేసి చూసేడు. అంత దగ్గరగా బాబుని చూడటం అదే మొదటిసారి.

"నీ పేరేంటి ?!"- మళ్ళీ బాబే చొరవ తీసుకున్నాడు అడిగింది తన్ని అవునో, కాదోనన్న సంశయం కల్గిందిఅసిరిగాడికి. చుట్టూ కలయ చూసేడు.

"అసిరెయ్య....!" అన్న అసిరిగాడి సిగ్గులో అందముంది.


"మీర్రోజూ అన్ని పుస్తకాలు సదివేత్తారా !! సదుంకుంటే యేటొత్తాది !!.... మరి పేపలు వట్టుకోశం నేర్సుకోరా!!.... ఇల్లీ పుత్తకాలన్నీ మీ అయ్యే కొనిచ్చినాడా !!" ఆదిగా గల చాలా అనుమానాలు అసిరిగాడి బుర్రలో సుడులు తిరిగి పెదాల బిగింపులో నలిగిపోయి కళ్ళల్లో అల్లల్లాడేడు. బాబుతో మాట్లాడే అవకాశం జారవిడుచుకోవటం ఇష్టంలేదు అలాగని ఎంత ప్రయత్నించినా ధైర్యంమాత్రం రాలేదు.

"మీ డాడీ ఇలాంటి డ్రస్సు కొనియ్యలేదా !!" ఎంత సేపటికీ మాట్లాడని అసిరిగాడి అవస్థని, చూపుల్ని గమనించి బాబే అడిగాడు.

వెలిసిపోయిన గోచీ కేసి చూసుకున్నాడు అసిరిగాడు

"లేదు"-అన్నట్టు తలాడించేడు. ఈ దేశ చరిత్ర వాడి తడికళ్ళ మెరుపులో మెరిసి మాయం కాలేదు.

"పోనీ నేనిచ్చేదా !!!"-చాలా చిన్న విషయంలా అడక్కుండానే ఆయుధాలు




యిచ్చే అమెరికన్ ప్రెసిడెంటులా హుందాగా అడిగేడు.

మట్టగిడసలకోసం గాలంవేస్తే తిమింగలం తగిలినట్టు ఆశ్చర్యపోయి చూసేడు అసిరిగాడు.

"ఇలాంటి బట్టలు నాకు బోల్డున్నాయి. నీకు ఇస్తాను. మరి నన్ను మీ ఆటల్లో చేర్చుకుంటావా !?" — బాబు.

బాబుకి ఆడుకోడానికి వాళ్ళ డాడీ ఖరీదైన ఆటవస్తువులు చాలా కొనిచ్చేడు. రోజూ తన స్నేహితుల్తో కల్సి ఆడుకుంటాడు కానీ ఆ ఆటలు ఇష్టం లేదు. పాకల్లో పిల్లల్లా ఇసకలో ఆడుకోవాలని.

గుడ్డలు మాస్తే మమ్మీ తిడుతుంది. గట్టిగా అరిస్తే అందరూ కోప్పడతారు— కొద్దిసేపు ఆడుకోగానే చదువుకోవాలి.... హోంవర్కు చెయ్యాలి. అదే పాకలో పిల్లలైతే!! ఏడుపొచ్చింది బాబుకి.

"మీకునాటి దొరబాబులు మాతోటి ఆడుకోవచ్చేటి?" పుష్టింతర్వాత అసిరిగాడి కొచ్చిన సందేహాన్ని దాచుకోలేదు

"ఏం ఆడుకోకూడదా ?" బాబు ఎదురు ప్రశ్న.

తప్పని తెలుసు. ఎందుకో మాత్రం అసిరిగాడికి తెలీదు

"మీకు నాగా మాటలు రావుగా?"

"నారైమ్సు పుస్తకం యిస్తాను చదువుకో. మరి మీతో ఆడుకోనిస్తావా?"

"........ ........"

"నీకు నా కామిక్సు కూడా ఇచ్చేస్తా?"

"........ ........"

"నా చైనీస్ చెక్కర్సు .... క్రికెట్ బేట్ కూడా యిచ్చేస్తా !!"

మొహమాటంలో పెట్టిన బాబు కేసి చూసేడు.

బాబులాంటి గుడ్డలు తనకిలేవు మిగతా యెవరికీకూడా లేవు.. అలాంటి బాబు తనతోవుంటే.... ఆడుకుంటే ? !- అసిరిగాడి మెదడు అంతకన్న ఆలోచించలేకపోయింది.

తన ఆమోదం తెలుపుతూ తలూపేడు అసిరిగాడు.

"ప్రామిస్" — అన్న బాబు అనుమానం చెయ్యి చాపింది. అలా అని చెయ్యి చాపినప్పుడు ఏం చెయ్యాలో అసిరిగాడికి తెలీలేదు.... క్షణం తటపటాయించేడు.

సంకోచంగా చూస్తున్న అసిరిగాడి చెయ్యిని లాక్కొని తన చేతితో వుంచుకున్నాడు బాబు. అసిరిగాడికి నిజంగా మతిపోయింది.

"రాత్రవుతోందిగా....మా డాడీవస్తారు నేనింటికి వెళ్తాను.... రేపటినుంచి మీ ఆటలో చేర్చుకోవాలి ... ప్రామిసుకూడా చేసేవ్ ! ఇంటికివెళ్ళే హడావిడిలో బాబు హెచ్చరించేడు.

గబగబా అడుగులు వేసిన బాబు ఏదో స్ఫురణకు వచ్చినట్లు ఆగేడు. వెనక్కి తిరిగి చూసేడు. అసిరిగాడు తదేకంగా చూస్తున్నాడు.

అసిరిగాడి దగ్గరగా వచ్చేడు బాబు.

"గుడ్ నైట్ అసిరయ్యా !!"— అన్నాడు బాబు.. మాట మాత్రం పెదాలు దాటిరాలేదు.

అసిరిగాడ్ని ఎగాదిగా చూసేడు.

ఇద్దరిమధ్యా అడ్డంలేని ఇబ్బంది చిన్నగా పెదాలు పెగుల్చుకుంది.

నల్లటి చీకటి సముద్రంమీద పందిరేస్తోంది.

తల గోక్కుంటూ అయోమయంలో వున్న అసిరిగాడ్ని వదిలేసి బాబు అడుగు

పవిత్ర రుద్రాక్ష

1 నుండి 14 ముఖములుగల పవిత్ర రుద్రాక్షలు. చందనం, తులసి పసుపు పచ్చ మరియు గులాబిరంగుల జపమాలలు శిలాజిత్తు గోరోచనం దక్షిణావర్త శంఖము. అదృష్టమును కల్పించె శ్రేష్ఠమైన రాళ్ళు లభించును కోరినవారికి ధరలపట్టి పంపబడును హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి

Shree Jagdamba Bhawan
(A. J) SONEPAT-131001.

మీకు బేబి బాబు కావాలా



స్త్రీ సంజీవి
నెం.2
సంతాననిధి

ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలతో నిరాశ చెందిన సోదరీమణులు అనేకులు మా సలహాలచే సంతానవతులయి ఇచ్చిన యోగ్యతాపత్రములు గలవు స్త్రీ పురుష వంధ్యాదోష నివారణా నిపుణులు ఉచిత వివరములకు

శ్రీ నాగార్జున మూలిక కుటీరం,
రామాలయంవీధి, తెనాలి-2. | 2వ లేను, కేదారేశ్వర పేట విజయవాడ-3.

తారల ఫొటోలు

శ్రీదేవి.. జయసుధ.. జయప్రద.. జయమాలిని.. సుజాత.. మాధవి.. ప్రభ.. కవిత.. పయన్నార్, ఎన్టీఆర్.. శోభన్‌బాబు.. కృష్ణ.. కృష్ణంరాజు, మోహన్‌బాబు.. కమలహాసన్.. చిరంజీవి!
వీరిలో ఎవరి ఫొటో కావాలన్నా ఫొటోకి 3 రూ॥లు. ఎం.ఓ. చేయాలి....! ఫొటోతోపాటు సినీతారల అడ్రసులున్న పుస్తకం కూడా పంపబడును!

ఎవరి ఫొటో కావాలో వ్రాయడం మరువకండి!

వై.కె.మూర్తి.
[illegible] * విజయవాడ-2.

లకు పరుగు జోడించేడు.

కనుమరుగయ్యేదాకా బాబు వెళ్ళినవైపే చూస్తూ చాలా క్షణాలుండిపోయేడు.

పుస్తకాల బాక్సును కుర్చీలో పారేసి వేగంగా మేడమెట్లెక్కేడు బాబు.

గదిలోకి వెళ్ళి చిన్నగా గది తలుపులు మూసేసేడు బాబు.

## 2

రోజూ అసిరిగాడు బాబుకోసం బస్సు దగ్గరికి రావడం.... అందర్తో కల్సి బాగా చీకటిపడేదాకా ఇసకలో కల్సి ఆడుకోవడం ఇష్టంలేనప్పుడు స్కూలు ఎగ్గొట్టినంత ఆనందంగా వుంది బాబుకి

అసిరిగాడితో స్నేహంవల్ల మిగతా వాళ్ళతో సమానంగా వాళ్ళ ఆటల్లో ప్రావీణ్యం సంపాదించేడు బాబు....

వాళ్ళ ఆటల్లో అందమైన అమాయకత్వం వుంది.... కాలం గురించిన ఆలోచన లేదు

ఆ రోజు :

స్కూలునుంచి వచ్చేటప్పుడు బాబు తూనీగకి దారం కట్టి ఖాళీ అగ్గిపెట్టెలో బంధించి భద్రంగా తెచ్చాడు.

ఇద్దరూ కల్సి గాల్లో ఎగరేస్తున్నారు

అది ఎగుర్తున్నప్పుడు దారం పట్టుకు లాగడం.... ఎగరలేక అవస్థపడ్తుంటే ఆపుకోలేని నవ్వుల్తో వుక్కిరి బిక్కిరౌతున్నారు ఇద్దరూ.

అసిరిగాడు తూనీగ రెక్కనొకదాన్ని జాగ్రత్తగా పీకేస్తూ— "నన్నోపాలి మీ ఇంటికి తీసికెల్లవా." అని అడిగేడు.

"ఇప్పుడే వెల్దాం పద" అని ఠకీమని అన్లేదు బాబు.

ఇంట్లో పనివాళ్ళను తిట్టే మమ్మీ - వెరైటీ కోసం కొట్టే నాన్న గుర్తుకొచ్చి క్షణం ఆలోచించాడు బాబు. చేతిలో దారం వదిలేసేడు తూనీగ ఎగిరిపోయింది. పట్టించుకోలేదు బాబు

"రేపు తీసుకెళ్తా.. మా కారులో కూడా ఎక్కిస్తా. మా కారు భలే స్పీడుగా వెళ్తది తెల్సా ?! నిజంగా నువ్వు కూడా పరిగెత్తలేవు" – కారు గొప్పతనాన్ని విపులీకరించేడు.

అర్థం కాకపోయినా మేష్టారిమీద భయంతో బుద్ధిగా పాఠం ఆలకించే కుర్రాడిలా వింటున్నాడు అసిరిగాడు.

"నువ్వు కూడా ఎక్కెల్తావా అందులో" అసిరిగాడి అనుమానం అనే సందేహం

"నేను, మా డాడీ, మమ్మీ అంకుల్ అందరం ఎక్కెల్తాం" గర్వంగా చెప్పేడు బాబు

బాబు చెప్పిన పేర్లన్నీ కుక్కలవో, మనుషులవో అర్థం కాలేదు అసిరిగాడికి- అంతమందెక్కితే కారెలాగ పోద్ది! అన్న సందేహం కలిగినా బాబుని అడగలేదు. కానీ ఆశ్చర్యం నుంచి తేరుకోలేదు.... ఆ లోపలే....

ఏ భాషారాని సముద్రం నల్లబడ్తోంది.

పల్చటి తెల్లచీర కట్టుకుంటున్న నల్లటి ఆడదాన్లా ఆ కారు వెలుగు కుచ్చిళ్ళు సవరించుకుంటోంది సరిగ్గా అప్పుడే....

రేసు గుర్రంలా సర్రున ఆగింది తెల్ల కారు రోడ్డుమీద

సహనం చచ్చి అసహ్యం పెరిగి హారన్ కొట్టింది కారు

మేష్టారి ప్రశ్నలకి సమాధానం దొరకని విద్యార్థిలా భయపడ్డాడు బాబు. పరిచయం వున్న హారన్ శబ్దం విని—

బెదురుగా లేచి నిల్చున్నాడు బాబు.

బాబు ప్రవర్తన అర్థంకాని అసిరిగాడు చుట్టూ పరికించి చూసేడు....ఏదీ కనపడలేదు నురగలుకక్కే సముద్రం, గాలి బుడగలాంటి కారు తప్ప.

తడబడ్తున్న అడుగుల్తో కారువైపు నడిచేడు బాబు

కారు నగరంనుంచి తిరిగి చూసేడు. చీకటి రంగులో కల్సిపోయున్న అసిరిగాడి నల్లటి శరీరం బూజరగా కన్పించింది.

కారు కదిలింది. వేగం పుంజుకుంది.

అడుగు బొడుగు వెలుగును మింగేసిన చీకటి చిక్కబడింది.

* * *

"అలాంటి వెధవల్తో తిరిగితే నీ గతి అంతే అవుతుంది. ఈసారి నువ్వు వాళ్ళతో ఆడుతూ కన్పించేవో చావగొడ్తాను తెల్సిందా ?!" – ఇల్లు దద్దరిల్లేలా అరిచేరు బాబు తండ్రి రావుగారు

"రోజూ గుడ్డలు మాపుకొస్తుంటే ఏవిటో అనుకున్నాను అయినా నువ్వాడుకోడానికి వాళ్ళకన్నా ఎవరూ దొరకలేదూ? వాళ్ళకు చదువురాదు.... నీకులా గుడ్డలుండవ్.... వాళ్ళు దొంగలు. మనదగ్గర డబ్బులుంటే లాగేసుకుంటారు. ఇంకెపుడూ వాళ్ళతో తిరక్కేం...." బుజ్జగిస్తూ మందలించింది బాబు తల్లి.

"అసలు నీకు మతిలేదక్కయ్యా ! రోజూ పనిమనిషిని బస్సు దగ్గరకు పంపు. అదే దగ్గరుండి తీసుకొస్తుంది....అప్పుడు గాని వెధవ ఎవ్వరితో తిరక్కుండా వుంటాడు...."సలహాతో చిందేసేడు బాబు అంకుల్.

బొమ్మల కథల్లోవుండే పెద్ద రాక్షసుల్లా కన్పించేరు వాళ్ళందరూ ఆ క్షణంలో బాబుకి. ఎఱ్ఱబడ్డ బుగ్గల మీదనుంచి వెచ్చటి కన్నీటిబొట్లు రాలేయి

ఎక్కాళ్ళు అదుపులోకి తెచ్చుకుంటూ మేడమీద కొచ్చేడు

దీపాలకాంతి కన్నీళ్ళలో పడి కాంతిని కలిగించుకుంటున్నాయి.

దిగులుగా కిటికీ దగ్గరనుంచి దూరంగా కన్పిస్తున్న పాకలకేసి చూసేడు.. వాళ్ళతో ఆడుకుంటే తప్పేంటి !!.... వాళ్ళు గుడ్డలెందుకు చింపుతారు !!.... పుస్తకాలు, డబ్బులెందుకు లాగేసుకుంటారు .!!.... మరి అసిరెయ్యి ఎప్పుడూ అలా చెయ్యలేదుగా !!! — తన ప్రశ్నలకి సమాధానం చెప్పేవాళ్ళు ఎవరూ లేకపోవడంతో చిన్నగా కారిడార్ లోంచి గదిలోకి వెళ్ళాడు.

శబ్దం కాకుండా గది తలుపులు మూసుకున్నాయి.

రోజూ తనతో ఆడుకునే బాబు అర్ధాంతరంగా యెందుకు మానేశాడో అస్సలు తెలీలేదు అసిరిగాడికి. రోజూ అసిరిగాడు బస్సు దగ్గరకు పోవడం, పలకరించబోయేలోపలే పని మనిషి నూకాలమ్మ బాబుచెయ్యి పట్టుకొని లాక్కుపోవడంతో అసిరెయ్యకు ఏడుపొచ్చేది

ఇద్దరిమధ్యా చూపులు తప్ప మాటలు లేవు .... మాట్లాడకుండా వెళ్ళిపోయే బాబును చూసినపుడు అప్రయత్నంగా కన్నీళ్ళొచ్చేవి అసిరిగాడికి.

రోజూలాగే బాబుకి దూరంగా ఇసకలో నడుస్తున్నాడు అసిరిగాడు.వస్తున్న దుఃఖం దాచుకొని ధైర్యంచేసి బాబు దగ్గరగా వచ్చేడు.

"ఏట్రా ! అలగ సూత్తన్నావ్..నన్ను గాని గీరేత్తావేటి.... నీకు దొర బాబుల్తో ఆట్లేట్రా దొంగ నంజికొడకా.... ఎల్లోస్....!."— అని తిడుతూ గట్టిగా తోసింది నూకాలమ్మ.

బోల్డంత కోపం వచ్చింది బాబుకి నూకాలమ్మ చేతి పట్టులోంచి తప్పించుకోలేకపోయేడు. పెనుగులాడేడు.... గింజుకున్నాడు.

బరబరా లాక్కుపోయింది నూకాలమ్మ బాబుని.

ఇంట్లోకి అడుగు పెట్టంగానే పుస్తకాల డబ్బాని గిరాటేసేడు. మేడమీదకు పరిగెట్టేడు....

అసిరిగాడికోసం చూపు చీలింది.

దూరంగా కన్పించేడు అసిరిగాడు.

ఇద్దరి మధ్యా దగ్గర కాలేని దూరం.

గాలి కెగిరొచ్చిన చీకటి భూమ్మీద పరుచుకుంది.

ఇద్దర్నీ విడదీస్తూ చీకటి అడ్డుగోడ.

చిన్నగా గదిలోకి వెళ్ళేడు బాబు.

గది తలుపులు మెల్లగా మూసుకున్నాయి.

* * *

అప్పుడే వచ్చారు రావుగారు- చేతిలో బ్రీఫ్ అందుకుంటూ శ్రీమతిగారి స్వాగతం.

"బుజ్జి ఇక్కడే పారేసేదేం....? వాడేం చేస్తున్నాడు....?" కోటు విప్పుతూ అడిగేరు రావుగారు.

"ఆ వెధవల్తో ఆడుకోవద్దన్నామని వాడికెంత కోపమో ! నూకాలమ్మని రోజూ తిడుతున్నాట్ట.... బలవంతంగా లాక్కొస్తే గాని రావటంలేదుట.... మరోసారి మీరు కేకలెయ్యండి...."

"వేలెడంతలేడు.... వీడికి కోపమే ?"

"రోజూ రాగానే మేడమీదకు పోతాడు. ఎన్నిసార్లు పిల్చినా ఓ పట్టాన దిగిరాడు."

దంపతులిద్దరూ ఒపిగ్గా మెట్లెక్కేరు.

ఓరగా వేసున్న కిటికీ తలుపులు తోశారు శబ్దంకాకుండా....

అక్కడ.... ఆ గదిలో....

ఎర్ర తివాసీ మీద వెన్నెల్లాంటి లైటు కాంతి పడి మువలి పడుచు పెదిమలా మెరుస్తోంది....

నీలిరంగు గోడలమీద నుంచి కాంతి కారిపోతోంది.

తివాసీమీద నుల్చున్నాడు బాబు.

ఆ కాంతిలో వొంటిమీద నూలుపోగు లేని బాబు దిగంబర చంద్రుడిలా మెరిసిపోతున్నాడు.

మొలకి నీలంపై గోచీలా వేళ్ళాడుతోంది అతని నీడ గోడమీద పడింది. నీడకేసి చూస్తున్నాడు బాబు.

ఆ నీడ అచ్చుఅసిరిగాడిలా నల్లగా, నగ్నంగా వుంది ! చలనంలేని ఆ నీడకు కుళ్ళు, కుతంత్రాలు తెలీవు....

కరెన్సీ నోట్ల విలువ అస్సలు తెలీదు—

ధనం- దరిద్రం అనే సమాంతర రేఖలమధ్య చేరువ కాలేని దూరానికి గల వైరం నిజంగా తెలీదు ఆవిడకు—

సమాజం సృష్టించిన అంతస్థుల తారతమ్యాలు ఆవిడకు తెలీవు....

"గుడ్ నైట్ అసిరెయ్యా !!"-నీడను చూస్తూ అన్నాడు బాబు,

"గుడ్ నైట్ బాబూ !!"— అన్నట్టుగా వుంది బాబు నీడ అసిరిగాడిలా.

కల్మషం లేని ఆ నీడకు రంగు లేదు,

కిటికీ లోంచి చూస్తున్న బాబు తలిదండ్రులకి బాబు చేస్తున్నదేవిటో అర్థం కాలేదు.. అప్పుడు,ఇప్పుడు. ఎప్పుడూ.. తత్సత్ !!

## ఇంద్రధనుస్సు

### అంకెల పేరు !

అమెరికాలో మిచెల్ హెర్బర్ట్ డెంగ్లర్ అని ఓ సోషల్ సడీస్ టీచర్‌గారున్నారు ఆయన గత ఐదేళ్ళుగా తనను తాను "1069"గా పిలుచుకుంటూ, అలాగే గుర్తింపు పొందాలని ప్రయత్నిస్తున్నారు. అ దేవంటే. ఆ అంకెలకూ తన అదృష్ట జాతకానికీ సంబంధం వివరిస్తారు.

బ్యాంకువారి దగ్గరా, సంయుక్త రాష్ట్రాల సాంఘిక భద్రతా సమితి లోనూ, ఇంకా కొన్ని ప్రభుత్వ సంస్థల్లోనూ అలా "ఒకటీ సున్నా ఆరూ తొమ్మిది"గా గుర్తింపు పొందాడట.

ఇదిలా వుండగా మిన్నెసోటా డ్రైవర్స్ లైసెన్స్ డివిజన్‌వారు కోర్టు గుర్తింపు పొందకుండా ఆ "సంఖ్య"కు విలువ లేదన్నారు. అందుకుగాను, రెండేళ్ళ క్రితం పేరు మార్పును కోరుకుంటూ డెంగ్లర్, మిన్నెసోటా స్టేట్ సుప్రీంకోర్టులో దావా వేశాడు.

అందుకు కోర్టువారు చివరకు ఇచ్చిన తీర్పు ఏవిటంటే— డెంగ్లర్ తనను '1069'గా పిలుచుకుందుకు అభ్యంతరం లేదు, కాని అమెరికా సాంఘిక ఆర్థిక వ్యవస్థ వ్యక్తులపేర్లను అక్షరాల్లోనేతప్ప అంకెల్లో గుర్తించే వీలు కల్పించలేదని— విచారం వెలిబుచ్చార్ట !

### టెస్ట్‌ట్యూబ్ చెట్లు

టెస్ట్‌ట్యూబ్ బేబీ తరువాత ఇప్పుడు టెస్ట్‌ట్యూబ్ చెట్ల వరకూ వచ్చాయి మన శాస్త్ర పరిశోధనలు. ఢిల్లీ విశ్వవిద్యాలయానికి చెందిన కొందరు వృక్ష శాస్త్ర నిపుణులు టిస్యూ కల్చర్ టెక్నిక్ ద్వారా టెస్ట్‌ట్యూబులో చెట్టును పుట్టించారు. ఒక ప్రత్యేక పద్ధతిలో ఎక్కువ సంఖ్యలో మొక్కలను పెంచే పద్ధతిని టిస్యూకల్చర్ అంటారు. ఈ పద్ధతిలో పెరిగిన మొక్కలు ఫ్యాక్టరీ నుంచి వెలువడిన వస్తువుల మాదిరిగా ఒకే విధంగా వుంటాయి, ఈ ప్రయోగానికి ఢిల్లీ విశ్వవిద్యాలయానికి చెందిన వృక్ష శాస్త్రవేత్తలు డాక్టర్ అరుంధతీ ముఖోపాధ్యాయ్, డాక్టర్ డి. వై. మోహన్‌రాయ్ నాయకత్వం వహించారు.

—పరిటాల దుర్గామల్లేశ్వరి